క్లుప్తంగా

పుస్తెమట్టెల వితరణ



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని పోతాయిపల్లి గ్రామానికి చెందిన వెల్పుల బాలమణి అనే అమ్మాయి వివాహానికి ఎండ్రియాల్ గ్రామానికి చెందిన సుజిత కృష్ణాకర్‌రావు ఉపాధ్యాయ దంపతులు ఆదివారం పెళ్లి కూతురుకు పుస్తె మట్టెలు వితరణ చేశారు. టీచర్ శ్వేత లగేజీ బ్యాగులు అందజేశారు. కార్యక్రమంలో స్వామిరెడ్డి, సుధాకర్‌రావు, ప్రవీణ్, అనిల్, యాదగిరి, అల్లూరి, రాజశేఖర్, శంకర్, అనిల్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అధికారం లేకున్నా అండగా ఉంటాం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ప్రస్తుతం అధికారం లేకున్నా ప్రజలకు అండగా ఉంటామని ఎంపీటీసీ జూకంటి సుజాత బాపురెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మోడెగాం గ్రామంలో మసీద్ వద్ద మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, ఎంపీ బీబీ పాటిటిల్ సహకారంతో హైమాస్ట్ లైట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గొడెల్లి గంగాధర్, ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు పతకం సతీశ్, గ్రామ నాయకులు కేసీ సాయిరెడ్డి, శ్రీకాంత్ తదితరులున్నారు.

గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



సదాశివనగర్(ఎల్లారెడ్డి): గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు కృషి చేస్తున్నారని మాజీ మండల కో–ఆప్షన్ మెంబర్ ఇర్షాదొద్దీన్ అన్నారు. ఆదివారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో హన్మాన్ మందిరం వద్ద బోరు వేయించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే బోరు వేయించారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రూపెందర్ రెడ్డి, నాయకులు విండో డైరెక్టర్ బత్తుల రాములు తదితరులున్నారు.

మాజీ ఉప సర్పంచ్ కుటుంబానికి పరామర్శ




భిక్కనూరు : మండలంలోని రామేశ్వర్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ దుబ్బాగౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్దన్ ఆదివారం పరామర్శించారు. దుబ్బాగౌడ్ ఈనెల 7వ తేదీన మృతి చెందాడు. దుబ్బాగౌడ్ కుమారులైన నాగరాజుగౌడ్, అనంత్‌గౌడ్, వినోద్‌గౌడ్‌లను పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ పోతిరెడ్డి, విండో చైర్మన్ నాగార్తి భూంరెడ్డి, పాలకేంద్రం అధ్యక్షుడు తక్కళ్ల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తక్కళ్ల మధుసూదన్‌రెడ్డి నేతలు రవేష్, లింగారెడ్డి తదితరులున్నారు.

15న మెగా రక్తదాన శిబిరం



కామారెడ్డి అర్బన్ : ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ 68వ జన్మదినం సందర్భంగా ఈనెల 15న కామారెడ్డి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఉదయం 9గంటలకు మెగా రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్టు కామారెడ్డి రక్తదాతల సమూహం వ్యవస్థాపకుడు, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా సమన్వయకర్త బాలు, అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్‌లు తెలిపారు. ఆదివారం మాట్లాడారు. తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల కోసం ఈ రక్తదానం ఏర్పాటు చేశామన్నారు. రక్తదాతలు ముందుకు రావాలని బాలు, వేద ప్రకాష్‌లు విజ్ఞప్తిచేశారు. ప్రతినిధులు గంప ప్రసాద్, జమీల్, పుట్ట అనిల్‌కుమార్‌పాల్గొన్నారు.

ధర్మారెడ్డిలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో ఆదివారం ట్రాన్స్‌కో అధికారులు నూతనంగా విద్యుత్‌స్తంభాలను ఏర్పాటు చేశారు. శిథిలావస్థలో ఉన్న వాటిని తొలగించి కొత్తవి వేశారు. ఈ కార్యక్రమంలో లైన్‌ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్, లైన్‌మన్ మన్సూర్, మాజీ సర్పంచ్ శ్రీధర్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అర్ధంతరంగా నిలిచిన పనులు



నిలిచిన అచ్చంపేట ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణ పనులు



ఒకే గదిలో ఐదు తరగతులకు బోధిస్తున్న ఉపాధ్యాయులు

- ఆగమవుతున్న చదువులు
- ఒకే గదిలో ఐదు తరగతులు
- పట్టించుకోని అధికారులు

నిజాంసాగర్(జుక్కల్): 'మన ఊరు – మన బడి' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అదనపు గదుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన తదితర పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. పనులకు శంకుస్థాపనలు చేసి ఏడాది కావొస్తున్నా.. ముందుకు సాగడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో గదుల కొరతతోపాటు కనీస సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను 'మన ఊరు – మన బడి' కార్యక్రమం కింద ఎంపిక చేశారు. ఐదు అదనపు గదుల నిర్మాణం, ఉన్నత పాఠశాలలో ల్యాబ్‌లు, భోజనశాల నిర్మాణానికి 'మన ఊరు – మన బడి' నిధులతోపాటు ఈజీఎస్ ద్వారా రూ.83 లక్షలు మంజూరు చేశారు. పాఠశాల ఆవరణలోని శిథిలావస్థలో ఉన్న గదులను కూల్చివేసి అదనపు గదుల నిర్మాణ పనులు ప్రారంభించడంతో గ్రామస్తులతోపాటు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గదుల నిర్మాణ పనులతోపాటు ల్యాబ్ పనులు అర్ధంతరంగా నిలిచిపోయి నాలుగైదు నెలలవుతున్నది.

97 మంది విద్యార్థులు..

అచ్చంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 97 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ ఐదు తరగతులకు ఒకే ఒక గది ఉండటంతో విద్యాబోధనకు ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు. ఉన్న ఒక్క తరగతి గదితోపాటు వరండాలో విద్యార్థులకు బోధిస్తున్నారు. ఒకే చోట రెండు, మూడు తరగతులకు విద్యాబోధన చేస్తుండటంతో విద్యార్థులు ఆగమతున్నారు.

పాఠశాలలో గదులు లేకపోవడం, అదనపు గదుల నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. విద్యాశాఖ అధికారులు ఇకనైనా స్పందించి 'మన ఊరు – మనబడి' కార్యక్రమానికి సంబంధించిన పనులు పూర్తయ్యేలా దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

అర్థమైతలేదు



తరగతి గదుల్లేక వరండాల్లో, చెట్ల కింద సార్లు పాఠాలు చెబుతుంటే మాకు ఏం అర్థం కావడం లేదు. పిల్లలందరం ఒకే చోట ఉండటంతో అల్లరి ఎక్కువైంది. తరగతుల వారీగా గదులు ఉంటే బాగుంటుంది.

– అక్షిత, నాలుగో తరగతి

ఒకే దగ్గర క్లాసులు..



తరగతి గదుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి. గదులు లేకపోవడంతో అన్ని క్లాసులు ఒకే దగ్గర చెబుతున్నారు. రూములు వేర్వేరుగా ఉంటే మాకు సార్లు చెప్పింది కొంచమన్న అర్థమైతది.

– కార్తీక్, నాలుగో తరగతి

బడ్జెట్‌లో బీసీలకు 60 శాతం నిధులివ్వాలి

కామారెడ్డి అర్బన్ : రాష్ట్ర బడ్జెట్ బీసీలకు అన్యాయం చేసేదిగా ఉందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు ఆరోపించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సంఘం జిల్లా నాయకులతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో 60 శాతం మంది బీసీల జనాభా ఉన్నందున బడ్జెట్‌లో 60శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగ, స్వయం ఉపాధిలో బీసీలకు పెద్ద పీట వేయాలని కోరారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎస్ నారాయణరావు, అల్వాల గోపాల్, జి చిన్న యాదగిరి, జే నర్సయ్య, ఎం రవికుమార్, వడ్డెర సంఘం అధ్యక్షుడు రాజు, మొండివారి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

నేడు మార్కండేయ జయంతి ఉత్సవాలు



బీబీపేట : భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని భక్త మార్కండేయ మందిరంలో జయంతి ఉత్సవాలను నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు పద్మశాలి సంఘం సభ్యులు తెలిపారు. పూజలు, మహాయజ్ఞం, మధ్యాహ్నం అన్నదానం, రాత్రి భజన ఉంటుందన్నారు.

దోమకొండలో..



దోమకొండ : మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో సోమవారం జయంతి ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాల కోసం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, సీతారాములు, ఉమామహేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయానికి రంగులు విద్యుత్ దీపాలతో అలంకరణ చేసి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు మ్యాక నాగరాజు తెలిపారు.

వైఎస్సార్ హయాంలోనే ధూపదీప నైవేద్య పథకం

భిక్కనూరు : దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనే అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో దేవాలయల అభ్యున్నతి కోసం ధూపదీప నైవేద్య పథకంను ప్రవేశపెట్టారని ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన వెంకటేశ్వరాలయం పాలకమండలి చైర్మన్ తాటిపల్లి సిద్దరాములు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి షబ్బీర్‌అలీ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆదరణకు నోచుకోని ఆలయాలన్నింటినీ తాను మంత్రిగా ఉన్న సమయంలో దూపదీప నైవేద్య పథకం కిందకు చేర్చామన్నారు. కామారెడ్డిలో దేవాలయాల అభివృద్ధికి దేవాదాయ శాఖ నుంచి నిధు లు మంజూరు చేయిస్తానన్నారు. కాంగ్రెస్ జిల్లా కిసాన్ విభాగం ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీంరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మయ్యలు పాల్గొన్నారు.



షబ్బీర్ అలీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న సిద్ధరాములు

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

కామారెడ్డి టౌన్ : కామారెడ్డి నియోజకవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డిప్యూటి డీఈవో కార్యాలయం వద్ద గల పాత ప్రెస్ క్లబ్ భవనాన్ని పరిశీలించారు. కామారెడ్డి ప్రెస్ క్లబ్ కోసం భవనం ఇచ్చేందుకు కృషిచేస్తానన్నారు. జర్నలిస్టులంతా ఐక్యండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఐజేయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రజనీకాంత్, రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. అర్హులకు డబుల్ ఇళ్లు, పెండింగ్ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేవీఆర్

ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

బాన్సువాడ రూరల్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశం కోసం ఆదివారం ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించారు. మండలంలోని తాడ్కోల్, బోర్లం శివార్లలోని బాలికల విద్యాలయాల్లో 384మంది చొప్పున విద్యార్థులను కేటాయించగా ఒక్కో సెంటర్‌లో 15 మంది చొప్పున 30 మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపల్స్ శోభారాణి, పద్మకుమారి తెలిపారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

దోమకొండ : మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన గొండ్ల నర్సింలు అనే వ్యక్తి షేర్‌చాట్‌లో వచ్చిన పోస్టును వాట్సప్ స్టేటస్‌లో పెట్టుకున్నందుకు గ్రామానికి చెందిన వ్యక్తి కులం పేరుతో అతడిని దుర్భాషలాడాడని అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ ఆదివారం దోమకొండ పోలీస్‌స్టేషన్‌లో దళితులు ఫిర్యాదు చేశారు. ఎస్సై గణేష్‌కు ఫిర్యాదును అందించారు. బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ బట్టెంకి బాల్‌రాజ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు హరిలాల్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు ఫిరంగి రాజేశ్వర్, కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జి తమ్మడి స్వామి తదితరులున్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



మాచారెడ్డి : మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సలహాదారులు షబ్బీర్ అలీ చొరవతో సీసీ రోడ్డు నిర్మాణం కోసం రు. 25 లక్షలు మంజూరయ్యాయన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

బాన్సువాడ రూరల్ : యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని గ్రామ సామాజిక కార్యకర్త వడ్ల శేఖర్ అన్నారు. ఆదివారం క్రికెట్ పోటీల బహుమతి ప్రధానోత్సవానికి హాజరై మాట్లాడారు. పోటీలో గెలుపొందిన జట్టుకు రూ. 3 వేలు, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ. 2 వేలు అందజేశారు.



సమస్యల పరిష్కారానికే ఫిర్యాదుల పెట్టెలు





దోమకొండలో ఫిర్యాదుల బాక్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, పెద్దమల్లారెడ్డిలో..

ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

దోమకొండ : సమస్యల పరిష్కారానికే గ్రామాల్లో ఫిర్యాదుల బాక్స్‌లు ఏర్పాటు చేసినట్లు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం దోమకొండ మండల కేంద్రంలోని శివ రాంమందిర్ రోడ్డులో ఫిర్యాదుల బాక్స్‌ను ఏర్పాటు చేయగా ఆయన ప్రారంభించి మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలువకముందు ఇచ్చిన హామీని నెరవేర్చానన్నారు. ఫిర్యాదుల బాక్స్‌లో వేసిన ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి ఫోన్ చేస్తారన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా బాధితుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ నాయకులు ముందుండాలని సూచించారు.పార్టీ మండల నాయకులు చింతల రాజేష్, నాయకులు అనుపాటి నరేందర్, భూపాల్ రెడ్డి, శంకర్, నర్సింలు, శ్రీనివాస్‌రెడ్డి,మద్దురి కల్పన,సుజాత, అంజలిపాల్గొన్నారు.

తలమడ్లలో..

రాజంపేట : రాజంపేట మండలం తలమడ్లలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తలమడ్ల గ్రామంలో ప్రజా సమస్యలపై ఫిర్యాదుల పెట్టెను ప్రారంభించారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన తెప్పోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి : పాల్వంచ మండలం ఇసాయిపేట, మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామాల్లో ఆదివారం ఫిర్యాదుల పెట్టెలను ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్ రె డ్డి, మండల శాఖ అధ్యక్షుడు నర్సింహచారి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు బాల్ రాజు, సురేష్, రాజిరెడ్డి ఉన్నారు.

సింగరాయపల్లిలో..

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : పాల్వంచ మండలంలోని సింగరాయపల్లి గ్రామంలో ఆదివారం ఫిర్యాదు బాక్స్‌కు పూజలు నిర్వహించి గ్రామంలో ఏర్పాటు చేశారు. గ్రామంలో ఎవరైనా తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయవచ్చని నరేష్ గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, నరేందర్, లింబాద్రి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూరు : నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని గ్రామాల్లో ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డి అన్నారు. ఆదివారం భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఏర్పాటు చేసిన పిర్యాదుల పెట్టెను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రజలు తమకు ఎలాంటి సమస్యలు ఉన్న ఈ ఫిర్యాదులు పెట్టెలో పేపర్‌పై రాసి వేస్తే స్వయంగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

భవనాలకు నిధులివ్వండి

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ, కేంద్రంతో పాటు కమ్యూనిటీ భవనాలకు నిధులు విడుదల చేసి భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు విన్నవించినట్లు తెలిపారు. తొమ్మిదేళ్ల క్రితం భవనాన్ని నిర్మించి పూర్తి చేయకపోవడంతో ఆ భవనంలో కుక్కలు పందులు పాములకు నిలయంగా మరిందన్నారు. గత నలభై ఏళ్ల క్రితం నిర్మించిన కుల సంఘ భవనం గోడలు పగుళ్లు ఏర్పడి పెచ్చులూడిపోయి శిథిలావస్థకు చేరిందన్నారు. అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనానికి, శిథిలావస్థకు చేరిన కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేసి వినియోగంలోకి వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు జగ్గబాల్‌రాజు తదితరులున్నారు.



ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు సమస్యను విన్నవిస్తున్న ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బాగయ్య

'మున్నూరుకాపు ట్రస్ట్ ద్వారా సేవలు'

కామారెడ్డి అర్బన్ : మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం హైదరాబాద్ కాచిగూడ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతిభవంతులైన పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్‌లు, ప్రశంసా పత్రాలను అందజేశారు. కామారెడ్డి వైద్యకళాశాల సమీపంలోని మున్నూరుకాపు జిల్లా సంఘ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాచిగూడ ట్రస్ట్ ప్రతినిధులు ఎంఆర్ వెంకటర్ రావు, మహాసభ చైర్మన్ పి.శ్రీనివాస్‌రావులు మాట్లాడారు. 60 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా మున్నూరుకాపు ప్రతిభ, పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నోటు, పాఠ్యపుస్తకాలు, వసతి, భోజనం సేవలతో పాటు పేద మున్నూరుకాపు వధువులకు పుస్తెమట్టెలు అందిస్తున్నట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శి పెట్టుగాడి అంజయ్య, సమన్వయకర్త నీలం నర్సింలు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బాజే లలిత, ప్రతినిధులు వెంకట నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ప్రతినిధులు

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం



వాసవి మాతకు పూజలు చేస్తున్న వైశ్యులు



పిట్లంలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని ఆర్య వైశ్య సంఘంలో ఆదివారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని వైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘంలో మాఘ శుద్ధ విధియ రోజుల వాసవి మాత దినోత్సవం ప్రతీఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైశ్యం సంఘం ఆధ్వర్యంలో వాసవి మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం సభ్యులు వేణు, చిన్న దుర్గయ్య, శ్రీధర్ తదితరులున్నారు.

పిట్లంలోని ఆర్యవైశ్య సంఘంలో..

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘంలో సంఘం సభ్యులు ఆదివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బొడ్లరాజు, పట్టణ కమిటీ అధ్యక్షుడు గంగా ప్రవీణ్, మహిళ కమిటీ అధ్యక్షురాలు ఉడుగుల ప్రేమల తదితరులున్నారు.

ఎంపీడీవో, ఎస్సై బదిలీ

నిజాంసాగర్(జుక్కల్): నిజాంసాగర్ ఎంపీడీవో నాగేశ్వర్ ఆదివారం మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారు. అలాగే స్థానిక ఎస్సై రాజశేఖర్‌ను బీర్కూర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో వీఆర్‌లో ఉన్న సుధాకర్‌ను నిజాంసాగర్ ఎస్సైగా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

సంక్షిప్తం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

బీబీపేట : మండలంలోని యాడారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సంగమేశ్వర్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదంలో మరణించడంతో ఆయన కుటుంబానికి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్ రూ. 3 వేలు, బాపురెడ్డి రూ.1500, ఉమాకాంతరావు 25 కేజీలు బియ్యం, వెంకన్న 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



కామారెడ్డి అర్బన్ : ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా సంఘం క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు భట్టు విఠల్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి బిడ్డల త్యాగాలను గుర్తుచేస్తు క్యాలెండర్‌ను రూపొందించినట్టు చెప్పారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లింబాద్రి, సంగయ్య, జానకిరామ్, తిరుపతి, కళ్ల గణేష్, నాని, రాజు, దాస్, కే.గంగారాం తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయంలో బోరుబావి ధ్వంసం



రామారెడ్డి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని గంగమ్మ వాగు వద్ద నిర్మిస్తున్న గంగమ్మ ఆలయం వద్ద బోరుబావిని గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ధ్వంసం చేసినట్లు ఆదివారం గంగపుత్రం సంఘం నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మోటార్‌ను కూడా చోరీ చేసినట్లు తెలిపారు. ఆదివారం రామారెడ్డి ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు నామాల లింబాద్రి, హేమంత్‌కుమార్, గంగాధర్, యాదగిరి తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బాన్సువాడ రూరల్ : గ్రామస్తులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, ప్లాస్టిక్‌ను నియంత్రించాలంటూ మండలంలోని కొయ్యగుట్టతండాలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటి సర్వే ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటి సర్వేలో భాగంగా బడిబయట పిల్లల గుర్తింపు సర్వే నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రాహేలా బేగం, అధ్యాపకులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట ఎంపీడీవో బదిలీ

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : నాగిరెడ్డిపేట ఎంపీడీవో రఘు ఆదివారం మెదక్ జిల్లాకు బదిలీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పలువురు ఎంపీడీవోలను ఉన్నతాధికారులు ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఈ క్రమంలో మూడేళ్లకుపైగా నాగిరెడ్డిపేట ఎంపీడీవో విధులు నిర్వహిస్తున్న రఘును మెదక్‌జిల్లాకు బదిలీ చేశారు. సోమవారం ఆయ విధుల నుంచి రిలీవయ్యే అవకాశం ఉంది. రెండురోజుల్లో నాగిరెడ్డిపేటకు నూతన ఎంపీడీవో రానున్నట్లు సమాచారం.